05-05-2003

డిబిఓడి - లీగ.నెం.బిసి 104/09.07.007/2002-03

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్యబ్యాంకులకు / అన్ని అఖిల భారత ఆర్థిక సంస్థలకు
(ఆర్ఆర్బిలు, ఎల్ఎబిలు మినహాయించి)

ఆర్యా!

**రుణదాతలకు నిష్పక్షపాత ఆచరణల నియమావళికి మార్గదర్శకాలు**

భారతప్రభుత్వం కల్పించిన రుణదాత బాధ్యత చట్టాల వర్కింగ్ గ్రూప్ ప్రతిపాదన ల ఆధారంగా మేము పరిశీలించి ప్రభుత్వంతో సంప్రదించి ఎంపిక చేసిన బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు నిష్పక్షపాత ఆచరణ నియమావళిని ఏర్పరచి వాటిని రుణదాతలకు వర్తించడానికి కృషి చేస్తున్నాం. ఆ మార్గదర్శకాలు తుది రూపంలోకి వచ్చాయి కాబట్టి బ్యాంకులు / అఖిలభారత ఆర్థికసంస్థలు విస్తృతంగా ఉన్న మార్గరద్శకాలను అనుసరించి మీ బ్యాంకు మండలిలో నిష్పక్ష పాత ఆచరణ నియమావళికి ఆమోదం పొంది ఆచరించాలని మా సూచన.

**2. మార్గదర్శకాలు**

**(1)రుణాలకు, వాటి ప్రక్రియలకు దరఖాస్తులు**

(ఎ) ప్రాధాన్యతరంగ అడ్వాన్సులకు రూ. 2 లక్షలదాకా పెట్టే రుణ దరఖాస్తులు సమగ్రంగా ఉండాలి. రుసుములు / చార్జీలను ప్రక్రియలకు సంబంధించినవి, దరఖాస్తు అంగీకరించకపోతే వాపసు చేసే రుసుము, పూర్వ చెల్లింపు అవకాశాలు, రుణగ్రస్తుడిని ప్రభావితం చేసే ఇతర అంశాలు, ఇతర బ్యాంకులతో పోల్చి అర్ధవంతంగా వివరించదగినవి, తెలిపే నిర్ణయం రుణగ్రస్తుడికి చేరేతీరు మొ।। దరఖాస్తులో ఉండాలి.

(బి) రుణదరఖాస్తులకు రసీదు అందించే విధానం బ్యాంకులు మరియు ఆర్థికసంస్థలు రూపొందించుకోవాలి. ఆ రసీదులో రూ.2లక్షల రుణం దరఖాస్తులను పరిష్కరించే కాల

పరిమితిని సూచించాలి.

(సి) బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రుణ దరఖాస్తులను తగినంత కాలవ్యవధిలో ధ్రువీకరించుకోవాలి. అదనపు వివరాలు / పత్రాలు అవసరమయితే రుణగ్రస్తులకు వెంటనే తెలియజేయాలి.

(డి) రెండులక్షల రూ. రుణం కోరే చిన్న రుణగ్రహీతలకు , రుణదాతలు లిఖితపూర్వకంగా ప్రధానకారణం / కారణాలు - బ్యాంకు ఉద్దేశంలో ఏమున్నాయో వాటిని, కాలపరిమితిలోపల రుణదరఖాస్తుల తిరస్కారంతో పాటు తెలియజేయాలి.

**(2)రుణమదింపు, షరతులు/ నియమాలు**

(ఎ) రుణగ్రహీతలు పరపతి దరఖాస్తును సముచిత అంచనా వేసేటట్లుగా రుణదాతలు నిర్ధారించుకోవాలి. రుణగ్రహీతల పరపతి మాన్యత మీద శ్రద్ధ వహించాల్సిన స్థానే ఉపాంత, హామీ నిబంధనలను వర్తింప చేయకూడదు.

(బి) రుణదాత, గ్రహీతకు పరపతి అవధిని షరతులు నియమాలతో పాటు తెలియజేయాలి. దీనికి గ్రహీతనుంచి తెలిసినట్టుగా ఆమోదాన్ని రికార్డు చేయాలి.

(సి) కేవియట్లు సంరక్షితంచే పరపతి వసతులు, షరతులు, నియమాలు బ్యాంకులు / ఆర్థిక సంస్థలు, రుణదాత సంస్థలతో ఒప్పందం చేసుకొన్న అంశాలను రుణగ్రహీత లిఖితపూర్వకంగా గ్రహించి దాన్నిఅధికృత అధికారితో ధ్రువీకరించుకోవాలి. రుణ ఒప్పందం ప్రతిని అన్ని అనుబంధాలతో సహా రుణగ్రహీతకు అందించాలి.

(డి) సాధ్యమైనంతవరకు రుణ ఒప్పందాలలో స్పష్టంగా పరపతి వసతులను పేర్కొనాలి. ఆ వసతులు రుణదాతల నిర్ణయానుసారం వర్తించేవిగా ఉండాలి. ఆమోదం లేదా వసతులు కల్పించకపోవడం అంటే మంజూరు చేసిన పరిమితిని మించి వాడుకోవడం, అంగీకరించిన ప్రయోజనాలకు కాకుండా ఇతర ప్రయోజనాలకు ఇచ్చిన చెక్కులు ఉపయోగించుకోవడం, అనాచరణ ఆస్తిగా వర్గీకరించి రుణ మొత్తాన్ని తీసుకొనే వీలు లేకుండా చేయడం లేదా మంజూరు చేసిన షరతులకు అనువర్తన లేదని రుణం తీసుకొనే లేకుండా చేయడం మొదలయినవి. రుణగ్రస్తుల వ్యాపారం పెరుగుదల మొ॥ అయినాయని పరపతిపరిధిని సముచితంగా సమీక్షించకుండా మరిన్ని అవసరాలకు రుణదాత రుణాన్ని పెంచే విధి లేదని స్పష్టం చేయాలి.

(ఇ) కన్సోర్టియమ్ సదుపాయంలో రుణం ఇచ్చినట్లయితే పాల్గొనే రుణదాత పద్ధతులు రూపొందించి కాలపరిమితి విధించుకొని సాధ్యమైనంత వరకు ప్రతిపాదనలు మదింపు చేసుకోవాలి. వారి నిర్ణయాలను పెట్టుబడికి లేదా ఇతరంగానైనా తగిన సమయంలోపల తెలియజేయాలి.

**(3)షరతులు, నియమాల్లో మార్పులతో సహా రుణపంపిణీ**

రుణదాతలు రుణమంజూరుకు సంబంధించి షరతులు, నియమాలను తెలియజేస్తూ సమయోచితంగా రుణం పంపిణీ చేయాలి. వడ్డీరేట్లు, సర్వీసుచార్జీలు మొ॥ షరతులు నియమాలలో వచ్చే మార్పులను రుణదాతలు వెంటవెంటనే తెలియజేయాలి. ఈ మార్పులు వడ్డీరేట్లలో మార్పులు ప్రగతిశీలంగా వర్తమానం నుంచే అనువర్తించేటట్లు చూడాలి.

**(3)పంపిణీ అనంతర పర్యవేక్షణ**

(ఎ) రుణదాతలు పంపిణీ అనంతర పర్యవేక్షణను ప్రత్యేకించి రూ.2లక్షలు, అంతకులోపు ఉండే రుణాలపైన జరపాలి. అది నిర్మాణాత్మకంగాఉండి రుణదాత - సంబంధమైన జాగ్రత్తలు పాటించి రుణగ్రహీత ఎదుర్కొనే వాస్తవ ఇబ్బందిని గమనించేదిగా ఉండాలి.

(బి) వెనక్కు కట్టమనడం /చెల్లింపు త్వరితం చేయడం లేదా ఒప్పందం ప్రకారం ఆచరణ లేదా అదనపు హామీలను కోరడం మొ॥ నిర్ణయాలు తీసుకొనే ముందు రుణ ఒప్పందంలో నిర్ధారించినట్లుగా రుణగ్రహీతకు నోటీసు ఇవ్వాలి. ఒకవేళ రుణ ఒప్పందంలో ఆషరతు లేకపోతే తగిన సమయం ఇవ్వాలి.

(సి) రుణం చెల్లించగానే లేదా ఇతర క్లెయిమ్ ధారణాధికారం లేదా న్యాయమైన హక్కుకు రుణవ్యక్తీకరణ అయితే అన్ని హామీలను రుణదాతలు విడుదలచేయాలి. బదులుగా ఉన్న హక్కు అమలు చేస్తున్నట్లయితే, రుణగ్రహీతలకు దానిగురించి నోటీసు ఇవ్వాలి. అందులో మిగిలిన క్లెయిమ్‌ల పత్రాల వివరాలు తెలిపి, సముచిత క్లెయిమ్ పరిష్కారం /చెల్లింపు జరిగిన దాకా హామీలను రుణదాతలు ఉంచుకొనే విషయం తెలియజేయాలి.

**(1) సాధారణం**

(ఎ) రుణదాతలు, గ్రహీతల వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదు. రుణమంజూరు పత్రాలలో పేర్కొన్న షరతులు, నియమాల మేరకు జోక్యం చేసుకోవచ్చు. (లోగడ

సమాచారాన్ని గ్రహీతకు తెలపకపోతే ఆ విషయం రుణదాత దృష్టికి వస్తే ఆ కొత్త సమాచారం తెలపవచ్చు)

(బి) కుల,మత, లింగ వివక్షతను రుణం ఇవ్వడంలో రుణదాతలు పాటించకూడదు. దీనివల్ల పరపతి లంకె ఉన్న పథకాలలో పాల్గొని సమాజంలో ఉండే బలహీనవర్గాలకు వర్తింప చేయడాన్నించి రుణదాతలను నిరోధించదు.

(సి) రుణాలు తిరిగి రాబట్టే విషయంలో రుణదాతలు అనవసరమైన వేధింపులకు గురిచేయకూడదు. అంటే నిరంతరం వేధించి రుణగ్రహీతలను వేళకాని వేళల్లో అడగడం, కండరశక్తి ఉపయోగించి రుణం రాబట్టడం మొ।। చేయకూడదు.

(డి) రుణదారు ఖాతా బదిలీ అభ్యర్థన గ్రహీతనుంచి లేదా బ్యాంకు / ఆర్థిక సంస్థనుంచి అందితే ఖాతాను తీసుకోదలిస్తే (టేకోవర్) అంగీకారం లేదా అనంగీకారం అంటే రుణదాత అభ్యంతరం ఏదయినా ఉంటే అభ్యర్ధన అందిన 21 రోజులలోగా తెలియజేయాలి.

3. పేరా 2లో సూచించిన నిష్పక్షపాత నియమావళి ఆధారిత మార్గదర్శకాలను అన్ని రుణాలకు సంబంధించినవి 1-8-03 కల్లా సరయిన స్థితి లో ఉంచాలి. బ్యాంకులకు /ఆర్థిక సంస్థలకు నిష్పక్షపాత నియమావళి ముసాయిదా రూపొందించే మార్గదర్శకాలను ఆధిక్యం స్వేచ్ఛ ఉన్నాయి. అయితే మార్గదర్శకాలలోని స్ఫూర్తిని మాత్రం ఏవిధంగానూ తొలగించకూడదు. ఇందుకుగాను బ్యాంకుల/ ఆర్థిక సంస్థల మండళ్ళు స్పష్టమైన విధానం అనుసరించాలి.

4. సంచాలక మండలి సముచిత సంకటనివారణ యంత్రాంగాన్ని సంస్థలో ఏర్పరిచి ఈ విషయంలో తలెత్తిన తగాదాలను పరిష్కరించాలి. రుణదాత సంస్థల నిర్ణయాల వల్ల తలెత్తే తగాదాలను అన్నింటినీ ఆ యంత్రాంగం పరిష్కరించాలి. అక్కడ కాకపోయినా తరవాత పైస్థాయిలో నన్నా పరిష్కరించేయాలి. సంచాలకమండలి కాలక్రమగతంగా నిష్పక్షపాత ఆచరణ నియమావళి, సంకట నివారణయంత్రాంగం నియంత్రణ కార్యాలయాన్నింట్లో వివిధ స్థాయిలలో ఎట్లా పనిచేస్తుందో సమీక్షించాలి. సమీక్షల సమగ్రనివేదికను క్రమం తప్పని వ్యవధానంలో మండలికి నిర్ధారించిన రీతిలో తెలియజేయాలి.

5. నియమావళి అనుసరణ, అవసరమైన రుణదరఖాస్తుల ముద్రణ వాటిని శాఖలకు, నియంత్రణ కార్యాలయాలకు పంపిణీ చేయడం, జూన్ 2003 నాటికల్లా పూర్తి చేయాలి.

నిష్పక్షపాత ఆచరణ నియమావళిని ఏవిధంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అమలు చేస్తున్నాయో వెబ్‌సైట్లలో ఉంచాలి. విస్తృత ప్రచారం కల్పించాలి. ఒక ప్రతిని ఆర్‌బిఐకి పంపాలి.

6. అందుకొన్నట్లుగా తెలపండి.

మీ విధేయుడు

**(ఎమ్.ఆర్.శ్రీనివాసన్)**

చీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌చార్జి